## ఆలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ ఆలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఘనాపూర్ ఫకీర్ టెక్యా తండాలోని ఎల్లమ్మ ఆలయంలోకి గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఆలయంలోని అమ్మవారి విగ్రహాంతో పాటు ఐదు గ్రాముల బంగారు పుస్తెలు, ఐదు గ్రాముల వెండికళ్లు దొంగిలిం చారు. దీంతో ఆలయపూజారి పోలీసులకు చోరీ విషయమై ఫిర్యాదు చేయగా పోలీసులు సీసీటీవీల పుటేజ్‌లు పరిశీలించారు. సీసీ టీవీ పుటేజ్‌ల ఆధారంగా చోరీకి పాల్పడిన దొంగలు కీసర ఆర్‌జీకే కాలనీకి చెందిన పెండెం రాజు ( 39 ), కె. నర్సింహ చారి ( 50 )లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## మీరాలం కుంటను సందర్శించిన హైడ్రా అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ మిరాలం కుంటను శుక్రవారం హైడ్రా అధికారులు సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ పదో వార్డు కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ గత ఆగస్టు నెలలో చెరువు కుంట అక్రమణకు గురైందని హైడ్రా అధికా రులకు ఫిర్యాదు చేశారు. అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం హైడ్రా అధికారులు మిరా లం కుంటను సందర్శించి పరిశీలించారు. హైడ్రా అధికారుల వెంబడి ఫిర్యాదుదారుడు కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ ఉన్నారు.



అన్నోజిగూడ మిరాలం కుంటను సందర్శించిన హైడ్రా అధికారులు

# అర్ధరాత్రి మట్టిదందాపై కదిలిన యంత్రాంగం

**రెండు టిప్పర్లు, జెసిబి స్వాధీనం**
**మట్టి తవ్వకాలపై కేసు నమోదు**
**కలెక్టర్‌కు నివేదిక పంపిన అధికారులు**

**'వార్త' కథనానికి స్పందన**

**షాద్‌నగర్, నవంబరు 22 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం కొండన్నగూడ శివారులోని ప్రభుత్వ భూమిలో ఎర్రమట్టిని అక్రమ రవాణా చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. 'వార్త' దినపత్రికలో నవంబర్ 21న "అర్ధరాత్రి మట్టిదందా" పేరిట ప్రచురితమైన కథనానికి ఫరూఖ్ నగర్ మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా కొండన్నగూడ శివారులోని సర్వే నెం.53లో మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించినట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సలీం విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా నెంబరు లేని ఓ జేసీబీ వాహనం, అదేవిధంగా టిప్పర్లు టీఎస్12యుఈ4356, టీఎస్31ఎఫ్1388 టిప్పర్లను స్వాధీ నపర్చుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పోలీసులకు రెవెన్యూ యంత్రాంగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.




అర్ధరాత్రి మట్టి తవ్వకాలు (ఫైల్)

అదేవిధంగా జిల్లా కలెక్టర్‌కు ఈ సంఘ టనకు సంబంధించిన నివేదికను అందజేశారు. జేసీబీకి సంబంధించిన యజ మాని ఈ తతంగం నడిపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ భూమి లో అక్రమంగా మట్టిని తరలిస్తూ గత కొంత కాలంగా వ్యాపారం జరుపు తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తన జేసీబీతో మట్టిని తవ్వి టిప్పర్లలో నింపి తరలించారు. ప్రస్తుతానికి జేసీబీ వాహనానికి నంబర్ కూడా వేయ కుండా జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం. దూసకల్ గ్రామానికి చెందిన ఈ జేసీబీ వాహనం సీజ్ చేసినట్లు మాత్రం జిల్లా కలెక్టర్‌కు అందజేసిన నివేది కలో పేర్కొన్నారు.

# కార్డన్ సెర్చ్‌ను మరిచిన పోలీసులు

**యాచారం, నవంబర్ 22, ప్రభాతవార్త** ప్రజల మానప్రాణాలు కాపాడడంలో, శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసుల కృషి శ్లాఘనీయం. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు మారాల్సి ఉందని, ముఖ్యంగా ఆధునిక పద్ధతులు ఉపయోగించి శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాంతి భద్రతలు పోలీసుల అదుపులో ఉండాలంటే ముఖ్యంగా ఆయా ప్రాంతాలలో ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒక్కసారి కార్డెన్ సర్చ్ (నాకా బందీ) నిర్వహిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. నేడు యువత ముఖ్యంగా 18 ఏళ్ల లోపు చిన్నారులు వాహనాలను విచ్చలవిడిగా నిర్లక్ష్యంగా నడిపిస్తున్నారు. అధిక సంఖ్యలో కాలం చెల్లిన వాహనాలు నడిపిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగేలా చేస్తున్నారు. కాలం చెల్లిన వాహనాలు ఇంధన వినియోగంలో అధికంగా ఉండి కాలుష్యం వెద జల్లుతున్నాయని పర్యావరణ పరిరక్షకులు వాపోతున్నారు. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు కార్లు, ఆటోలో ఎన్నో ఉన్నాయని ప్రమాదాలు చేసి తప్పించుకొని తిరిగే పరిస్థితి అధికంగా ఉందని, ప్రతి వాహనానికి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెంబర్ ప్లేట్లు అన్నిటిని తొలగించి మొత్తం నియమ అనుసారం నెంబర్ ప్లేట్లు మార్చుకోవాల్సినట్టు పోలీసులు సూచన చేయాలని ప్రజలు కోరుతున్నారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు వినియోగంలో ఉండడంతో వాటిని నేరగాళ్లు చోరీలకు, నేరాలకు వినియోగిస్తున్నారు. దీంతో కేసుల చేదన పోలీసులకు తలకు మించిన భారంగా మారుతుంది. పోలీసులు సైతం కార్డెన్ సర్చ్ నిర్వ హించడంలో దసీనంగా వ్యవహరిస్తున్నారని మం డల ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో యాచా రం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో 24 ద్విచక్ర



తనిఖీలు చేస్తున్న పోలీసులు (ఫైల్)

వాహనాలు దొరికిన విషయం అందరికీ విధితమే. కార్డెన్ సర్చ్ వల్ల ఆయా ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు బయటపడతాయని ప్రజ లు శాంతి భద్రతల పైన అవగాహన ఉంటుందని వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని పోలీసు ఉన్నతధికారులు ఆలోచన చేయాలని వినిపిస్తున్నారు. యాచారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆయా ప్రాంతాలలో ఎక్కడైతే నేరాలు అధికంగా ఉంటాయని వాటిని గుర్తించి అకస్మాత్తుగా సమాచారం ఇవ్వకుండా కార్డెన్ సర్చ్ నిర్వహించి శాంతి భద్రతలను కాపాడాల్సిందిగా బాధ్యతగల వ్యక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో యాచారం మండల పరిధిలోని మాల్ మేడిపల్లి గ్రామాలలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఒక్క ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వ్యక్తులు తమ అలవాట్లను పద్ధతులను మార్చుకునే అవకాశం అధికంగా ఉందని పోలీసుల నిఘా నియంత్రణ పెరుగుతుదని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మైనర్ లో వాహనం నడపడం, నేటికీ ఎంతోమంది వాహనాలకు నెంబర్ ప్లేట్లు సరైన విధంగా ఉంచకపోవడం, కాలం చెల్లిన వాహనాలు నడిపించడం ఇలాంటి వాటి పైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే భవిష్యత్తు బాగుంటుందని పోలీసుల నియంత్రణలో పరిసరాలు ఉంటాయని అంటున్నారు.

**సిసి కెమెరాల ఏర్పాటులోనూ విఫలం**
**యాచారంలో పెరిగిపోతున్న చోరీలు**
**పోలీసుల ఉదాసీన తీరుపై విమర్శలు**

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్‌బాబులకు ఆహ్వానం



అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆహ్వానం అందజేస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, నవంబరు 22 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోడలు సౌమ్య వివాహానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులను ఆహ్వానించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా వారిని కలుసుకొని శుభలేఖలను అందజేశారు. షాద్‌నగర్ పట్టణంలోని రోజ్ గార్డెన్‌లో ఈనెల 24వ తేదీన జరిగే వివాహ మహోత్సవానికి సకుటుంబ సపరివార సమేతంగా హాజరు కావాలని ఆయన కోరారు. ఓవైపు పరిపాలన, మరోవైపు రాజకీయాల్లో షెడ్యూల్స్‌లో బిజీగా ఉంటూనే కుటుంబ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ తలమునకలై ఉన్నారు. ఇప్పటికే పలువురు ప్రముఖులకు ఆహ్వానాలను స్వయంగా అందజేశారు.

# లగచర్ల రైతుల కుటుంబాలకు ఐద్వా బృందం పరామర్శ



రైతులను పరామర్శిస్తున్న ఐద్వా రాష్ట్ర బృందం

**ఫార్మ కంపెనీ బలవంతపు భూ సేకరణ చేస్తే ఊరుకునేది లేదు**
**భూ నిర్వాసితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి**
**ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి**

**దుద్యాల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హకీంపేట్, పులిచర్ల గుంట తండా, రోటిబండ తండా గ్రామాలలోని ఫార్మా కంపెనీ భూ బాధితులను శుక్రవారంఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, సహాయ కార్యదర్శి ఆశాలత, జిల్లా కార్యదర్శి అనసూయ బృందం సందర్శించి పరామర్శించారు. లగచర్ల, రోటిబండ తాండ, పులిచర్ల గుంటా తాండ గ్రామాలను సందర్శించారు. ఆ తండాలో గిరిజన మహిళలను నేరుగా కలిసి ఘటన పై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ, 2013 భూ సేకరణ చట్టం ప్రకారము రైతుల సొంత భూమి అయితే 80 శాతం రైతులు, ప్రభుత్వ భూమి అయితే 70 శాతం రైతులు కంపెనీ పెట్టడానికి ఒప్పుకుంటే ఏర్పాటు చేయాలి. కానీ ముందస్తుగా అధికారులను పంపించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. అలా కాకుండా బహిరంగంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లు ఊర్లోకి వచ్చి రైతుల ఆధార్ కార్డులు ఇవ్వండి.. భూమి పాస్ పుస్తకాలు ఇవ్వండి అని అడిగితే రైతులు ఎదురు తిరిగితే, అదే రోజు రాత్రి ఊర్లో కరెంటు ఆఫ్ చేసి ఒకటిన్నర రెండు గంటల ప్రాంతాన వచ్చి తలుపులు కొట్టి దొరికిన మగవాళ్ళని పోలీస్ స్టేషన్ కి తరలించాడం అప్రజాస్వామికమని అన్నారు. ఇది చాలా అన్యాయమని, ఎదురు తిరిగిన మహిళ పట్ల కూడా అసభ్యంగా వ్యవరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు అందరూ రేవంత్ అన్నకు మేము ఓట్లు వేసి గెలిపిస్తే..మాకు ఇచ్చిన బహుమతి ఇదేనా అని గోడు వెల్లబోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన వాళ్ళను వెంటనే విడుదల చేయాలని, మా ప్రాణాలు పోయినా పర్వాలేదు మేము మాత్రం భూమి ప్రభుత్వానికి ఇచ్చేది లేదని బాధితులు చెబుతున్నారని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం ప్రకారము వారికీ న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫార్మా కంపెనీ రద్దు అయ్యే వరకు రైతులకు అండగా ఐద్వా సంఘం ఉంటుందని స్పష్టం చేశారు.

## నాయకుల స్వార్ధం కోసమే 100ఫీట్ల రోడ్డు నిర్మాణం

**కలెక్టరేట్ వద్ద బాధితుల ఆందోళన**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 22, ప్రభాతవార్త**

నాయకుల స్వార్ధం కోసమే చెన్నాపూర్ చౌరస్తా నుంచి బిజెఆర్ నగర్ కమాన్ వరకు 100ఫీట్ల రోడ్డు వెడల్పుతో స్తలాలు,భూములు కోల్పోతున్నామని, తమకు నష్టం జరుగుతుందని, రోడ్డు వెడల్పు 60ఫీట్లకు కుధించాలని.పేదలకు న్యాయం చేయాలని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెన్నాపూర్ చౌరస్తా నుంచి బిజెఆర్ నగర్ కమాన్ వరకు రోడ్డు వెడల్పుతో స్తలాలు, భూములు కోల్పోతున్నామని రోడ్డు వెడల్పు పనులు తగ్గించాలని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ పేదలకు న్యాయం చేయాలని, రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు తగ్గించాలని బాధితులు కోరారు. అయితే 100ఫీట్ల రోడ్ల వెడల్పుకు తాము పూర్తిగ సహకరించామని అయితే మిగిలిన ఖాళీ స్థలంలో ఇళ్ల నిర్మాణం చేసుకుంటు ఉంటే అధికారులు వచ్చి జెసిబిలు పెట్టి కూల్చివేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి బస్సు సౌకర్యం లేని చెన్నాపూర్ చౌరస్తా నుంచి బిజెఆర్‌నగర్ కమాన్ వరకు 100ఫీట్ల రోడ్డు వెడల్పునకు అధికారులు మార్కింగ్ చేశారని, ఈ రోడ్డును 60ఫీట్లకు తగ్గించాలని, తమకు న్యాయం చేయాలని కోరారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోతున్న వారికి మరో చోట స్థలం కేటాయించాలని, ప్రభుత్వం చేయూతనందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బాధితులు పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జవహర్‌నగర్‌లో రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న బాధితులు ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

# దర్జాగా కబ్జా..

**వికారాబాద్ నడిబొడ్డున మిఠాయి వాల కబ్జా..**
**మున్సిపల్ స్థలాన్ని చాయ్ వాలకు అద్దెకి ఇచ్చి..**
**అద్దె వసూలు చేస్తున్న వ్యాపారి**
**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు**

**వికారాబాద్,నవంబరు 22, ప్రభాతవార్త:** సామాన్య, మధ్య తరగతి వారు గజం జాగా కబ్జా చేస్తే వారిపై ప్రతాపం చూపుతారు మున్సిపల్ అధికారులు. కొందరు ఇంటికి వాస్తు దోషం ఉందని భావించి, రెండు, మూడు ఫీట్లు అటు..ఇటు జరిగి ఇల్లు నిర్మిస్తే..మున్సిపల్ అధికారులు వచ్చి నిలబడి మరి వారి ఇంటిని ధ్వంసం చేసేస్తారు. అదే ఓ బడా వ్యాపారి వికారాబాద్ నడిబొడ్డున కబ్జా చేసినా ఏమాత్రం పట్టించుకోరు. ఆ బడా వ్యాపారికి ఓ బడా నేత అండగా ఉండడంతో మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తైనా చూడరు. ఈ తంతు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఆలంపల్లి రోడ్డులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ..ఆలంపల్లి రోడ్డులో రోడ్డులో గల బాలాజీ తారాచంద్ మిఠాయి షాప్ అంటే పట్టణంలోనే పేరు మోసిన మిఠాయి దుకాణం. ఈ మిఠాయి దుకాణం నిర్వాహకుడు చాలా సంవత్సరాలుగా ఓ వ్యాపారి వద్ద నుంచి ఆ దుకాణాన్ని అద్దెకు తీసుకుని తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకున్నాడు. ఈ వ్యాపార సముదాయాల మెట్లు సైతం మున్సిపల్ జాగాలోనే కనిపిస్తాయి. దానికి తోడు మిఠాయి వాల వ్యాపారం జోరుగా ఊపందుకున్నప్పటికీ.. ఆయనకు దనపు ఆదాయం కోసం పై అంతస్తులో ఫ్యామిలీ దాబా ఏర్పాటు చేసుకుంటామని భవన యజమానికి చెప్పడంతో..మిఠాయి దుకాణాదారుడికి తగ్గట్లుగా భవన నిర్మాణం చేసి ఇచ్చాడు. కానీ పై అంతస్తులో ఏర్పాటు చేసిన దాబాకు లిఫ్ట్ ఎక్కడ ఏర్పాటు చేయాలో యజమానికి అర్థం కాలేదు. దీంతో తనకు బడా నేత అండగా ఉన్నాడని భావించి, మున్సిపల్ జాగాలోనే లిఫ్ట్ నిర్మించాడు. ఈ తంతు మున్సిపల్ అధికారులకు తెలిసినప్పటికీ అటుగా వారు కన్నెత్తైన చూడలేదు. దీనికి తోడు మిఠాయి దుకాణం ముందర చాయ్ బండి వాల కు అద్దెకి ఇచ్చి డబ్బులు వసూలు చేసుకుంటున్నాడు. చాయ్ బండి వ్యాపారి మున్సిపల్ జాగాలో ఉన్నప్పటికీ, తన షాప్ కు ఎదురుగా ఉన్నందున తనకే అద్దె చెల్లించాలంటూ ముక్కు పిండి వసూలు చేస్తున్నాడు. అత ఎ నిర్మించిన ఫ్యామిలీ దాబా లిఫ్ట్ మున్సిపల్ స్థలంలో ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదు. అతని షాప్ ముందర ఉన్న చాయి బండి నిర్వాహకుడి వద్ద నుంచి కూడా అద్దె వసూలు చేస్తున్న అధికారులు మాత్రం అతని వైపు కన్నెత్తి చూడడం లేదు. మున్సిపల్ స్థలాల ఎ ఈ విధంగా బడా బాబులు కబ్జా చేస్తున్న పట్టించుకోకపోవడంపై మున్సిపల్ అధికారుల తీరును పలువురు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేసి దాబా నిర్మించిన సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.




మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేసి లిఫ్టు ఏర్పాటు చేసుకున్న దృశ్యం, పక్కనే ఏర్పాటు చేసుకున్న టీ స్టాల్

**లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం**
**జాకీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్**

బాలాజీ తారాచంద్ మిఠాయి దుకాణంకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. భవన నిర్మాణంలో ఏవైన అవకతవకలు ఉంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. మున్సిపల్ స్థలాలు ఎవరూ కబ్జా చేసినా ఊరుకునే ప్రసక్తి లేదు.



భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**యాలాల, నవంబరు 22, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అం దించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం యాలాల మండలం అగ్గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల వంటగదిని, వంటకు వినియోగించే బియ్యాన్ని, స్టోర్‌రూమ్‌లోని నిత్యావసరా సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఎక్కడ ఏలాంటి పొరపాట్లు జరగకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగాచూడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు పరిశీలించి రుచి చూసిన తరువాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్‌కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా భారతి తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా సులోచన

**వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్ బాబర్**
**మార్కెట్ డైరెక్టర్లుగా 12 మందికి అవకాశం**

**షాద్‌నగర్, నవంబరు 22 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా కొందుర్గు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి సతీమణి సులోచన నియామకమయ్యారు. రాష్ట్ర ప్రభు త్వం వ్యవసాయశాఖ మార్కెట్ కమిటీ లకు నూతన పాలకవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యం లో షాద్‌నగర్ చైర్ పర్సన్‌గా సులోచన, వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్ బాబర్‌లను ప్రభుత్వం నియమించింది. అదేవిధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కొర్ర రవి, ఎ.బాల శౌరి రెడ్డి, చాకలి నర్సింలు, జానంపేట సురేష్, సి.వెంకట నర్సింహ్మారెడ్డి, చిత్రగారి మల్లయ్య, చెదురువెల్లి భాస్కర్ గౌడ్, త్రిప్పిశెట్టి కర్ణాకర్, పంది వెంకటరెడ్డి, లాహోటి భరత్, కక్కునూరి సందీప్‌కుమార్, తాడిశెట్టి నవీన్ కుమార్‌లను 12 మందిని మొత్తం డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది.



చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్

## నేడు కొండాపూర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 22, ప్రభాతవార్త:** విద్యుత్ పనుల నిర్వహణ కారణంగా శనివారం ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.బలరాం తెలిపారు. కొండాపూర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి కొండాపూర్ ఫీడర్ పరిధిలో డిటిఆర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు పనులు జరుగుతుండటంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్ర ం 4:30 గంటల వరకు పలుచోట్ల కరెంట్ ఉండదని ఆయన తెలిపారు. కొండాపూర్, సంస్కృతి కళాశాల, సోను కాలనీ, వెంకటేశ్వరకాలనీ, స్వర్ణకుంటి కాలనీ, విజ్ఞాన్ కళాశాల, సంగమిత్రకాలనీల్లో కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ బలరాం కోరారు.

## మహిళలు సమిష్టిగా ఉంటేనే ఆర్థికస్వయం సమృద్ధి

-చేవెళ్ల మాజీ ఎంపిపి కర్ణం రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్



మహిళలను సంఘంలోకి ఆహ్వానిస్తున్న చేవెళ్ల మాజీ ఎంపిపి కర్ణం రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్

**చేవెళ్ళ, నవంబరు22, (ప్రభాతవార్త):** మహిళలు సమిష్టిగా ఉంటేనే ఆర్థిక ంగా వృద్ధి చెందు తారని చేవెళ్ల మాజీ ఎంపిపి కర్ణం రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఇందిర మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో మహిళ సంఘంలో లేని మహిళలను బోట్టు పెట్టి మహిళ సంఘంలోకి చేవెళ్ల మాజీ ఎంపిపి కర్ణం రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపిపి కర్ణం రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ మహిళలకు వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందజేస్తున్నారు. మహిళలు (గ్రూపులుగా ఉండి వ్యాపారం చేసుకని రాణించాలన్నారు. మహిళ సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలతోపాటు వ్యాపారం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్స హిస్తుందన్నారు.సంఘంలో ఉన్న సభ్యులకు బీమా సౌకర్యం కూడ లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలోని సభ్యులు నూతనంగా సంఘంలోకి వస్తున్న సభ్యులకు స్వాగతం పలుకాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు శోభ, నిర్మల,పావని,సునిత, (గ్రూప్ కీపర్ జ్యోతి సునిత,పద్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓఎస్ యంత్రాలతో పర్యావరణ పరీక్షలు

**తాండూరు, నవంబరు 22, (ప్రభాతవార్త):** వికారాబాద్ జిల్లా తాండూరులో శుక్రవారం కాలుష్య పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(టీపీసీబీ) ఆధ్వర్యంలో కాలుష్య పరీక్షలను చేపట్టారు. పర్యావరణ శాస్త్రవేత్త జమీలా వాహిద ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సభ్యులు పట్టణంలో రెండో చోట్ల కాలుష్యాన్ని నిర్ధారించే యంత్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ మీద ఓ యంత్రాన్ని, అదేవిధంగా పాత తాండూరు సమీపంలోని ఓ కాలనీలో మరో యంత్రాన్ని అమర్చారు. ప్రత్యేక కెమికల్స్‌ను యంత్రాలలో కలిపి గాలి కాలుష్య పరీక్షలు ప్రారంభిం చారు. ఈ యంత్రాల ద్వార గాలిలో నాణ్యతతో పాటు కాలుష్యాన్ని నిర్ధారిస్తాయని అధికారులు తెలిపారు. సుమారు 24గంటల పాటు యంత్రాలను ఆన్‌లోనే ఉంచి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఆ తరువాత కాలుష్యాన్ని గుర్తించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వివరించారు. ప్రతి ఏడాది సాధారణ పరీక్షలో భాగంగా కాలుష్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే తాండూరులో ఈ ప్రక్రియను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు రాజేందర్, శ్రీనివాస్, విక్రమ్ తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని రక్షించడం మన బాధ్యత

గురుస్వామి కొంగరి రవిందర్ రెడ్డి

**మొయినాబాద్, నవంబరు 22, (ప్రభాతవార్త):** పర్యావరణాన్ని పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అయ్యప్ప భక్తుడు గురుస్వామి కొంగరి రవిందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన కొంగరి రవిందర్ రెడ్డి అన్నారు,గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణములో గురుస్వామి ఈగ శోభన్ రెడ్డి 50 కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు, అయ్యప్ప సన్నిదాన ప్రాంగణ ములో అయ్యప్ప మాల ధరించిన గ్రామ స్వాముల కొబ్బరి మొక్కలను నాటారు. దీనితో నిత్యం వాతావరణంలో మార్పులు జరిగి, ప్రకృతి విలయం చూస్తునే ఉన్నాము, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించి ప్రకృతిని కాపాడితే ప్రకృతే మనను కాపాడుతుందని అన్నారు, ప్రతి ఒక్కరు పిల్లలను ఎంత జాగ్రతగా బాధ్యతతో పెంచుతామో అంతే బాధ్యతగా ప్రతి ఒక్కరం మొక్కలను నాటాలని ఆయన కోరారు, ఆలయాల్లో సొంతంగా ప్రతి ఇంటిలో ఓకోక్కరు ఒక్క ఒక్క మొక్క నాటాలని అన్నారు, ఒక్క చెట్టును నాటితే ఎంతో వందల మందికి ఆక్సిజన్ అందించి జీవం పోసినట్లేనని ఆయన అన్నారు, అయ్యప్ప స్వామి భక్తులు శోభన్ రెడ్డి, ఎం శివ, విజయ్‌గౌడ్, జగన్‌రెడ్డి, మహేష్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, అంజి యాదవ్, పవన్‌రెడ్డి, రాజురెడ్డి, మల్లేష్, మాణిక్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, మధురెడ్డి, వెంకటేశ్వర్ యాదవ్, ప్రదీప్, మహేందర్, సురేష్, హరీష్, గణేష్, సాయి, పాల్గొన్నారు.

## ముగిసిన అఖండ భజన

రాకంచర్ల పీఠాధిపతి వెంకట ధాసాచార్యులు



**వికారాబాద్ రూరల్, నవంబరు 22,** ప్రభాతవార్త: హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని రాకంచర్ల పీఠాధిపతి వెంకట దాచాచార్యులు అన్నారు. అనంతగిరి కొండల్లో కొలువైన అనంతపద్మనాభ స్వామి కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా అనంతగిరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన 11 రోజుల అఖండ భజన కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, రోజు రోజుకు ధర్మం పై దాడులు రెట్టింపు అవుతున్నాయన్నారు. ధర్మ నిష్ఠతో, భక్తి తో పాటు ధర్మం పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ముందుకు రావాలన్నారు. జాతర ఉత్సవాల్లో ధర్మాన్ని నిలిపేందుకు కృషి చేసిన అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులను ఆయన అభినందించారు.

## మండలి భక్తులుఆరు వేల పెన్షన్ చెల్లించాలి



వరి దాన్యాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 22,(ప్రభాతవార్త):** వికలాంగులకు ప్రభుత్వం ఆరు వేల పింన్షన్ చెల్లించాలని వికలాంగుల హాక్కుల జాతీయ వేదిక గ్రామ ఽకమిటీ అధ్యక్షుడు యాదయ్య అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పింన్షను చెల్లించాలని పెర్కోన్నారు. వచ్చే నెల నుంచి వికలాంగులకు ఆరు వేల పింన్షను చెల్లించి ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ఆయన పెర్కోన్నారు. .

## ఆటోను తగలబెట్టిన దుండగులు

**గుమ్మడిదల, నవంబరు 22 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో లక్ష్మాపురం నరసింహులు ఇంటి ముందు నిలిపిన ఆటోను తెల్లవారే సరికి గుర్తు తెలియని దుండగులు ఎవరో తగలబెట్టినట్లు ఆయన గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రోజు వారీగా ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్న తమకు ఇలా జరగడం పట్ల నరసిం హులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**కొమురవెల్లి, నవంబరు 22, ప్రభాతవార్త:** సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిందని బిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. మండల పరిధిలోని మర్రిముచ్చాల గ్రామానికి చెందిన చుంచు రాజుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.12000లు, సురాయి వెంకటలక్ష్మీకి రూ.10000 చొప్పున మంజూరు కాగా శుక్రవారం లబ్ధిదారులకు అందించినట్లు మహేష్ తెలిపారు. చెక్కులను తమ ఖాతాలో జమ చేసుకోవాలన్నారు. సిఎం సహాయనిధి చెక్కులు మంజూరుకు సహకరించిన మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాలలో దొంగల విఫలయత్నం



దొంగలు ఎత్తుకెళ్ళేందుకు ప్రయత్నించిన టీవీ

**దుద్యాల్, నవంబరు 22, ప్రభాతవార్త:** పాఠశాలలో దొంగతనానికి వచ్చి విఫలయత్నం చెందారు. ఈ సంఘటన దుద్యాల మండల పరిధిలో శుక్రవారంచోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంది ంచిన వివరాలిలా ఉన్నాయి. దుద్యాల్ పాఠశాలలో విద్యార్థులకోసం ఏర్పాటుచేసిన టీవీని దొంగిలించాడానికి ప్రయత్నించి పాఠశాల తలుపులు పగలగొట్టిన సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్ బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో గురు వారం రాత్రి చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం పాఠశాలను శుభ్రం చేయడానికి వచ్చినమహిళ గమనించి ఉపాధ్యాయులకు, గ్రామ స్థులకు తెలియజేయగా అక్కడి గ్రామస్థులు. పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం ఆఘ్రూబేగం వచ్చి పరిశీలించారు. రోజు మాదిరిగానే పాఠశాల పూర్తైన తర్వాత అన్ని తరగతి గదులకు తాళాలు వేసి వెళ్లామన్నారు. తిరిగి శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూస్తే విద్యార్థుల కోసం టీవీ ద్వారా పాఠాలు బోదించే తరగతి గది తలుపులు ధ్వసం చేసి ఉండటాన్ని గమనించామన్నారు. గ్రామస్థులతో కలిసి గదిని పరిశీలించారు. పోలీసులకు పిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. దొంగలుఎలాంటి వస్తువులను తీసుకెళ్లలేదని, టీవీని తీసు కెళ్లేందుకు ప్రయత్నించి విఫలం చెందారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. జరిగిన సంఘటనను పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భీములు, తదితరులు పరిశీలించారు.

# ఐక్యత సేవలు ఆదర్శనీయం : ఎస్సై

**ఆమనగల్లు నవంబరు 22 ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోరుతూ ఐక్యత ఫౌండేషన్ చేపడుతున్న సేవలు ఆదర్శప్రాయమనీ ఆమనగల్ పోలీస్ ఎస్ఐ బి వెంకటేష్ అన్నారు. నిస్వార్థంతో చేపడుతున్న సేవల న్ని పేదలకు ఎంతో ఉపయుక్త కరంగా ఉంటాయని, స్వచ్ఛంద సంస్థలు, ఫౌండేషన్ సంస్థలు నిర్వహిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆమన గల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్‌లో టాస్క్ సిఓఓ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలోని ఐక్యత ఫౌండేషన్ నిర్వహి స్తున్న మెగా ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని శుక్రవారం ఎస్సై వెం కటేష్ సందర్శించారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై పాల్గొన్నారు. ఈ మేరకు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంటి పరీక్షా శిబిరం పేదలకు వరం లా మారిందని కొనియాడారు. కాగా నవంబర్ 19న ప్రారంభమై న ఉచిత కంటి శిబిరం ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. నాలుగు రోజులలోనే దాదాపు రెండు వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి లోపాలను గుర్తించి, అందులో అవసరమైన వారికి శుక్లాల అమరిక, ఆపరేషన్లు, కంటి అద్దాలను అందజేశారు. వందల సంఖ్యలో తరలివస్తున్న ప్రజల కు ఫౌండేషన్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో రచ్చ శ్రీరాములు,నరేందర్‌గౌడ్,జైపాల్ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్,కొండల్ రెడ్డి,గొడుగు మల్లయ్య, కొండల్ యాదవ్,రమేష్ నాయక్ ,రఘు ,మల్లేష్, యాదయ్య, శేఖర్,శ్రీపతి,కాకి శివ, శ్రీను, మహేష్,కళ్యాణ్,బాస్కర్ లతో పాటు ం పాల్గొన్నారు.

## పాము కాటుతో బాలిక మృతి

**యాలాల నవంబరు22 ప్రభాతవార్త :** పాము కాటుకు బాలిక మృతి చెందిన సంఘటన యాలాల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గంగసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి. గంగసాగార్ గ్రామానికి చెందిన సహస్ర (6) అనే బాలిక శుక్రవారం సాయంత్రం ఇంటి ముందు తోటి పిల్లలతో ఆడుకుంటుంంది పక్కనే వడ్ల సంచులు వేసి ఉన్నాయి. పిల్లలు అక్కడ అడుకుంటుండాగా నాగు పాము కాటు వేసింది .దీంతో తనకు ఏదో కుచ్చుకొని రక్తం వస్తుంది అని పాప తల్లి దండ్రులకు తెలిపింది. దాహం వేస్తుంది అని చెప్పడంతో నిలు తగిపించారు.పాప మత్తులోకి వెళ్లి నిద్రలోకి జారుకుంది నిద్రలోకి జారుకొని మృతి చెందింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఎలక్ట్రానిక్ రంగంలోనే ఉద్యోగ అవకాశాలు ఎక్కువ

**ఘట్‌కేసర్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ రంగంలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయని మైక్రోసిస్ లాజిక్ కంపెనీ సీఈఓ డాక్టర్ విజయ వీర అన్నారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఏయూ-ఆఫీస్ ఆఫ్ ఇండస్ట్రీ ఆలియాన్స్ ఆధ్వర్యంలో ఈసీఈ, ఈఈఈ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మొదటి సంవత్సరం ఈసీఈ, ఈఈఈ విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ ఉద్యోగ అవకాశాలపై వివరించారు. కృత్రిమ మేధస్సుతో పనిచేసే ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రాముఖ్యతను ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఇండస్ట్రీఆలియన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిద్దార్థగోష్, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మంగళగౌరి, ఈఈఈ విభాగాధిపతి ప్రొఫెసర్ అనిల్‌కుమార్, ఇండస్ట్రీ అలియన్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ సంతోష్, డాక్టర్ అభిరామ్, ఎస్.కె.నాయబ్‌రసూల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-ఆర్డీఓ అశోక చక్రవర్తి

**నారాయణఖేడ్, నవంబరు 22, ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక చక్రవర్తి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయంలో నారాయణఖేడ్ మండల పరిధిలోని బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 23న శనివారం 24 ఆదివారాల్లో నిర్వహించే ఓటరు దినోత్సవం కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓలు సరైన సమాయనికి కార్యా లయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు గురించి తెలియజేయాలని అన్నారు. కాగా పూర్తి ఫారాలతో ఓటరు జాబితాల్లో తప్పులు దొర్లినచో సరిచేసుకోవాలని సూచిం చారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఓటరు దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, బిఎల్ఓ తదితరులు ఉన్నారు.

## ఆకస్మికంగా గోదాం తనిఖీ: ఆర్డీఓ అశోక చక్రవర్తి..

**నారాయణఖేడ్, నవంబరు 22 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల ఎం.ఎల్ఎస్ గోదాం పాయింట్‌ను నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో గల రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు రేషన్ బియ్యం ఏ విధంగా సరఫరా అవుతున్నాయో బియ్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తరుగు పేరుతో దగా చేస్తున్న మిల్లర్లు

**అల్లాదుర్గం, నవంబరు 22, ప్రభాతవార్త:**

వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైస్‌మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆందోళన చెందిన రైతులు రోడ్డెక్కి ఆందోళనకు పూనుకు న్నారు. రైసుమిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని రాంపూర్ వద్ద 161 జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. రాంపూర్ రైస్ మిల్లు శ్రీ ఉమావెంకటేశ్వర యాజమాన్యం అడ్డగోలుగా బస్తా కు మూడుకిలోలు తరుగు తీస్తూ రైతులను నిలు వునా దోపిడీకి గురి చేస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తాకు 5కిలోలు తరుగు తీస్తున్నా ఏ అధికారి సైతం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, రైసుమిల్లు యాజమాన్యంతో అధికారులు కుమ్మక్కయ్యారా అని అనుమానాలు వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై అన్నదాతలు ఆందోళనకు దిగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయి రోడ్డు జామ్ అయింది. రైసుమిల్లర్ యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. తరుగు పేరుతో రైతులను దోపిడీ చేసిన రైసుమిల్లు యాజమాన్యంపై, అందుకు వత్తాసు పలుకుతున్న అధికారులపై వెంటనే చర్య లు తీసుకోవాలని, ఇక నుంచి తరుగు తీయకుండా మిల్లర్లను ఆదేశించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు. ఈ సమస్య పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని, లేకుంటే మరోమారు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి వస్తుందని రైతులు తీవ్రంగా హెచ్చరించారు.



సీతానగర్ 161 జాతీయ రహదారిపై రాస్తా రోకో చేస్తున్న రైతులు

## ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలి

మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి మధుకర్

**గుమ్మడిదల, నవంబరు 22, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజ లకు ఆరోగ్యం పట్ల అవగాహన ఏ విధంగా ఉండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్ తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ ప్రజలకు సంక్రమించే వ్యాధుల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. బాక్టీరియా, వైరస్‌లు, శిలీంద్రాలు పరాన్నజీవులు ఇకపై యాంటీ మైక్రోబయల్ ఏజెంట్‌లకు స్పందించనప్పుడు యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ఏర్పడుతుందన్నారు. ఔషధ నిరోధకత ఫలితంగా యాంటీ బయాటిక్స్ ఇతర యాంటీ మైక్రోబయాల్ ఏజెంట్లు అసమర్థంగా మారతాయని, అంటు వ్యాధులకు చికిత్స చేయడం కష్టంగా లేదా అసాధ్యం గా మారుతుందన్నారు. వ్యాధి వ్యాప్తి, తీవ్రమైన అనారోగ్యం మరణాల ప్రమాదాన్ని పెంచుతుందని, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ ప్రపంచ ఆరోగ్య సామాజిక ఆర్థిక సంక్షోభం అన్నారు. ఇది మానవ, జంతువుల ఆరోగ్యం, ఆహార ఉత్పత్తి, పర్యావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపు తుందని, డ్రగ్ రెసిస్టెంట్ పాథోజెన్స్ ప్రతి ఒక్కరికి ప్రతిచోటా ముప్పు కలిగిస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ విధిగా మండల వైద్య సిబ్బంది వచ్చినప్పుడు ఆరోగ్య పరమైన ఏ సమస్య ఉన్నా కచ్చితమైన పూర్తి వివరాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శ్రీనివాస రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

-మాసాయిపేట మండల విద్యాధికారి లీలావతి

**వెల్దుర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాసాయిపేట మండల విద్యాధికారిలీలావతి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాసాయి పేటలోని ఉన్నత పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలబాలికల సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియకు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఎంపికలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సుమారు 40 మంది బాలికలు, 50 మంది బాలురు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 16మంది బాలిక లను, 16మంది బాలురను తుది జట్టుకి ఎంపిక చేశారు. ఎంపిక చేసిన జట్టు వచ్చే నెలలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మపురి, సీనియర్ ఉపాధ్యాయులు రంగా రెడ్డి, హరి రంజన్ శర్మ, వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు పాల్గొన్నారు.

## ఆక్టోగోనల్ పోల్స్ ఏర్పాటుకు కార్పొరేటర్ భూమిపూజ



**రామచంద్రాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్సు రూట్‌లో 17లక్షల రూపాయలతో ఆక్టోగోనల్ పోల్స్‌ల ఏర్పాటుకు శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజలు చేసి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ బస్సు రూట్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి 1కోటి రూపా యలు మంజూరు అయినట్లు, త్వరలోనే 10 మీటర్ల విస్తరణతో రోడ్డు నిర్మిస్తామని, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ లను పక్కకు తొలగించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.

### పనులను పరిశీలించిన కార్పొరేటర్...

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద బాలవిహార్ పార్క్‌లో 50 లక్షల రూపాయలతో కొనసాగుతున్న పార్క్ సుందరీకరణ పనులు కార్పొరేటర్ బూరు గడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. పార్క్‌లో నూతనంగా నిర్మించిన వాకింగ్ ట్రాక్ పూర్తయిందని, గజిబో (యోగా చేసే స్థలం) పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఓపెన్ జిమ్, ప్లే ఆపరేటర్స్, గేట్, పార్క్, కమాన్, వాల్ పెయింటింగ్, బట్టర్‌ఫ్లై లైటింగ్, చైర్స్, గాంధీ విగ్రహానికి సుందరీకరణ తదితర పనులు కొనసా గుతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఈ ప్రభు, మావీన్ గౌడ్, పీటర్ ఐలాపూర్ ఐలేష్, ఎల్వర్తి మల్లేష్, మహమ్మద్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టారీత్యానేరం

**పెద్దేముల్, నవంబరు 22, ప్రభాతవార్త:** బాల్య వివాహలు చట్టారిత్యానేరమని షీ టీం ఇంచార్జ్ శేఖర్ అన్నారు. జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డి, తాండూరు డిఎస్‌పి బాలక్రిష్ణరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ శేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అంతేగాకుండామహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, 100 డయల్, సీసీ కేమేరాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యునిటి పోలిసింగ్, మానవ అక్రమ రవాణ,మద్య పాన నిషేదం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేదం వివిద అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాయత్రి, తాండూరు హెడ్ కానిస్టేబుల్ శేఖర్, షీ టీం సభ్యులు రోజా తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవాలను తరలిస్తే చర్యలు తప్పవు

**పెద్దేముల్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మూగజీవాలను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ గిరి హెచ్చరించారు. ఎస్‌ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం. తాండూరు నుంచి జహీరాబాద్ వెళుతున్న డిసిఎం నెంబర్ టిఎస్12యుసి 6870ను తట్టెపల్లి శివారులో రాత్రి 11.30 గంటల సమయంలో ఆపి చూడగా అందులో 17 ఆవులు, 5 లేగ దూడలు ఒకదానిపై ఒకటి వేసుకొని ఏలాంటి జాగ్రత్తలు తీసుకోకుండాక్రూరంగా తీసుకెళుతుండగా అట్టి డ్రైవర్‌ను విచారించగా తన పేరు జైనొద్దిన్ నివాసం కోహీర్ అని తెలిపాడు. ఏలాంటి అనుమ తులు పత్రాలు లేకుండా జహీరాబాద్‌కు తీసుకెళుతున్నానని తెలిపినందున అతిడిపై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ప్రభుత్వ అనుమతిలేనిదే మూగజీవాలను తరలిస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 27న జాతీయ మాలల పాదయాత్ర, డిసెంబరు సింహగర్జన.మాలలు అందరు పాల్గొని విజయవంతం చేయాలి

## జాతీయ మాలల పాదయాత్ర

**శామీర్‌పేట, నవంబరు 22, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ఈ నెల 27వ తేదీన జాతీయ మాలల పాదయాత్ర కార్యక్రమం ఉంటుందని, అదే విధంగ డిసెంబరు 1న నగరంలోని పేరెడ్ గ్రౌండ్‌లో మాలల సింహగర్జన మహాసభ ఉంటుందని మాలలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా మాలల కమిటీ కన్వీనర్ పరశురామ్, శామీర్‌పేట ఉమ్మడి మండల మాలల అధ్యక్షులు బొమ్మర్ల నాగరాజులు కోరారు. శనివారం శామీర్‌పేట మండల కేంద్రంలో మాలల పాదయాత్ర, సింహగర్జనల కార్యక్రమాల కరపత్రాలను వారు ఆవిష్కరించి అందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ నెల 27న మాలల మహాసభ నాయకుల పాదయాత్ర శామీర్‌పేట ఉమ్మడి మండలంలోకి ప్రవేశిస్తుందని, దీనిలో మండలానికి సంబంధించి మాలలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగ డిసెంబరు 1న నగరంలోని సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జన మహాసభకు భారీ ఎత్తున మాలలు తరలిరావాలని విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ పరశురామ్, మండల అధ్యక్షులు బొమ్మర్ల నాగరాజులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీరుడి బాలేశ్, మండల యువజన నాయకులు బుర్క వెంకటేశ, మండల నాయకులు వజ్జల మురళి, పి.మోహన్‌కృష్ణ, కె.లింగం, కె.సుధాకర్, బి.నరేశ్, ఎంసిపల్లి మండల నాయకులు బి.వెంకటేశ, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, పలువురు నాయకులు, లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 22,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని జాకారం, ఎదిర గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వరి కొనుగోలు కేంద్రాల ద్వార రైతుల తమ వరి పంటను విక్రయించాలని ఎంపిడిఓ తెలిపారు. రైతులు తాము పండించిన వరి దాన్యాన్ని ప్రభుత్వ ధరకు విక్రయించాలని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల ద్వార చేకరించిన దాన్యం వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు హాల్ టికెట్‌ల పంపిణీ

**సిర్గాపూర్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 24వ తారీఖున నిర్వహించబోయే నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు హాజరయ్యేందుకు శుక్రవారం మండల కేంద్రమైన సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల నుంచి 23 మంది బాలికలు, 12 మంది బాలురు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్ పరీక్షలకు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందచేయడం జరిగిం దన్నారు. పరీక్ష రాసే తీరును, ఓఎంఆర్‌ను నింపే తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. గత కొన్నిరోజులుగా విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు తగు తర్ఫీదు ఇచ్చారని ఎంఈఓ శ్రీనివాస్ వివరిం చారు. విద్యార్థులకు హాల్ టికెట్లు అందించి, వారిని శ్రీనివాస్ అభినం దించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యం లక్ష్మణ్, పిడి కె.సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు యం.మహేందర్, యం.శివకుమార్, కె.వెంకట్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వారంలో డేటా ఎంట్రీ పూర్తి

**కంది, నవంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వారంరోజుల్లో అన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తామని ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రమైన కందిలోని ఎపిడి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 25 కంప్యూటర్‌లలో ఆన్‌లైన్ డేటా ఎంట్రీకి తగు సిబ్బందిని నియమిం చుకు న్నట్లు, వారం రోజుల్లో ఎంట్రీ పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేం దర్‌రెడ్డి, పర్యవేక్షకులు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## మనూర్‌లో ఘనంగా దర్గా ఉత్సవాలు

**మనూర్, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో హాజరత్ సయ్యద్ షాదుల్లా హుసేన్ దర్గా ఉర్సు ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంచారు. దర్గాకు దట్టిని కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉర్సు ఉత్సవాలను జరిపారు. మనూర్ గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని దర్గాలో దీపా రాధన, ఖవాలి మొదలైన కార్యక్రమాలను నిర్వహించారు. దర్గాకు చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు

**నిజాంపేట్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే గొప్ప...ఇద్దరికి వస్తే అదో చర్చ... ఆదే ముగ్గురు ఉద్యోగాలు సాధిస్తే చరిత్ర అని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని బాచేపల్లి కొత్తకుంట తండాకు చెందిన దేవసోత్ దేవిజ్యా నాయక్, వాలీబాయి దంపతుల ఇద్దరు కుమా రులు విఠల్, వెంకటేష్‌తో పాటు దేవిజ్యా నాయక్ తమ్ముడు చంద్యా నాయక్ కుమారుడు హర్షవర్ధన్‌లు సివిల్ కానిస్టేబుల్స్‌గా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకుని శుక్రవారం పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాల్గొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి శిక్షణ పూర్తి చేసుకుని నల్గొండలో శుక్రవారం జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొనడం పట్ల తండావాసులు ఆనందం వ్యక్తంచేస్తూ ముగ్గురిని అభినందనలు తెలిపి, ఆశీర్వదించారు.

## ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదు

**పాపన్నపేట, నవంబరు 22, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిఆర్‌డి పిడి శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని అర్కెల, నార్సింగి గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను శ్రీనివాస్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులకు శ్రీనివాస్‌రావు పలుసూచనలు చేశారు. నిబంధ నలకు అనుగుణంగా తేమశాతం మించకుండా రైతులు తగుచర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. క్రమపద్ధతి ప్రకారం ధాన్యం తూకాలు చేయాలన్నారు. లారీలు వెంటవెంటనే లోడ్ అయ్యేలా, సమాయాత్తం చేయా లని సూచించారు.

## సేవ చేసే మనస్సు ఉండడం సంతోషకరం

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 22, ప్రభాతవార్త:** సమాజానికి సేవచేసే అవ కాశం అందరికి రాదని, అలాంటి మనస్సు ఉన్నవారు ఈ ప్రాంతంలో ఉండడం సంతోషక రంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆరెపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమాజ సేవకురాలు, రిటైర్డ్ టీచర్ మురికి సంధ్యావళి షూస్ పంపిణీ చేయగా, కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నా పేద,మధ్య తరగతి విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల అవస రాలను గుర్తించి షూస్ పంపిణీ చేసిన సంధ్యావళిని అభినందించారు.

## ప్రత్యేక ఓటరు నమోదు

**చౌటకూరు, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 23, 24వ తేదీలలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని, 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండుతున్న వారు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చన్నారు.

# బసవన్న దేవాలయంలో శివలింగం మాయం

**ఆందోళన వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాలు**
**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ విజయ్‌కుమార్**
**దుండగులపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్**

**షాద్‌నగర్, నవంబరు 22 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట (ఫరూఖ్‌నగర్) వివేకానంద కాలనీలో గల పురాతన బసవన్న దేవాలయ ప్రాంగణంలో ఉన్న శివలింగాన్ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనతో జానంపేటలో స్థానికులు ఆగ్రహానికి గురయ్యారు. శుక్రవారం ఉదయం భక్తులు ఆలయానికి వచ్చి చూసే సరికి ఆలయ గుర్భ గుడికి ఎదురుగా ఉన్న పురాతన శివలింగం మాయమైందని గుర్తించారు. ఈ సమాచారం హిందూ ధార్మిక సంఘాలకు తెలియడంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చెట్ల వెంకటేష్, హిందూవాహిణి తదితర సంఘాలకు చెందిన నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అగ్గనూరు బస్వం, గంగమోని సత్తయ్య తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారం వ్యక్తం చేశారు. సమాచారం అందడంతో స్థానిక పట్టణ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, తదితర పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. క్లూస్‌టీం, పోలీసు జాగిలాలతో దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ కొంత కాలం క్రితం కాశీ పుణ్యక్షేత్రం నుండి తీసుకువచ్చిన లింగాన్ని ఇక్కడ ప్రతిష్ఠించడం జరిగిందని, అదేస్థానంలో ఉన్న పాత శివలింగాన్ని ప్రాంగణంలో ఉంచినట్లు తెలిపారు. అయితే ఈ శివలింగాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఎవరైనా కావాలని చేశారా, ఇంకా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసు దర్యాప్తు ముమ్మరం చేశామని తెలిపారు. నిందితులు ఎవరైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.


అపహరణకు గురైన శివలింగాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**కఠిన చర్యలు తీసుకోండి - పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

జానంపేట బసవన్న దేవాలయంలో పాత శివలింగాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించిన నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ స్థానిక నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అనేక దేవాలయాల్లో విగ్రహాలను కొందరు ధ్వంసం చేస్తున్నారని, హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సికింద్రాబాద్, శంషాబాద్, బాలానగర్ లాంటి సంఘటనలు దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యమైనంత తొందరగా దుండగులను గుర్తించాలని సీఐ విజయ్‌కుమార్‌ను సంఘటనా స్థలంలో కోరారు. ఈ సందర్భంగా హిందూ ధార్మకి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూలమఠం అమర్‌నాథ్, చెట్ల వెంకటేష్, మోహన్‌సింగ్, ఆకుల ప్రదీప్, రుమాండ్ల రాంచంద్రయ్య, శేఖర్, కమలాపురం రమేష్, రామాంజనేయులు, గుడాల రమేష్, పాల్గొన్నారు.


అన్నప్రసాద కార్యక్రమంలో ఏడిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

## అన్నప్రసాదం చేయడం పూర్వ జన్మ సుకృతం
### ఏడి రవికుమార్

**నందిగామ నవంబరు 22 ప్రభాతవార్త** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, సాక్షాత్తు అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాదం చేయడం పూర్వ జన్మ సుకృతంగా భావించాలని విద్యుత్ ఏడి రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ విద్యుత్ ఏఇ శ్రీధర్ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పలకు అన్నప్రసాదం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడి రవికుమార్ మాట్లాడుతూ హరి హర పుత్రుడు అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్,బి జంగయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నవపేట్ రాజశేఖర్ గౌడ్, చింతోటికృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
### రంగారెడ్డి జిల్లా సీఈవో కృష్ణారెడ్డి


తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా సీఈవో కృష్ణారెడ్డి

**తలకొండపల్లి, నవంబరు 22 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, రంగారెడ్డి జిల్లా సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా పరిధిలోని తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులకు బోధనలు అందించాలన్నారు. పాఠశాల ఆవరణంలో అ పరిశుభ్రంగా ఉన్న చెత్తలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనం సమయాలలో విద్యార్థులు పరిశుభ్రతం పాటించి చేతులు శుభ్రంగా కడుక్కొని రోగాలు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్, మండల విద్యాధికారి చంద్ర నాయక్, ఎంపీ ఓ రఘు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యాట గీత
### తలకొండపల్లి మండలానికి కమిటీలో నలుగురికి చోటు

**తలకొండపల్లి, నవంబరు 22 ప్రభాతవార్త** నూతనంగా ఏర్పాటుచేసిన ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్గా యాట గీతా నరసింహను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపిక చేయడం పట్ల ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది. ఆమనగల్ మండల కేంద్రంలోని ఆమనగల్ మార్కెట్ కమిటీకి నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చక్కు.ఎ.ఎ.834 ద్వారా శుక్రవారం తెరపడింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడుపుతున్నప్పటికీ మార్కెట్ కమిటీ ,తదితర నామినేటె పదవులు పూర్తి చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీలోని ఆశావాహులు ఎన్ని రోజులుగా ఎదురుచూపులకు గురయ్యారు. తుదకు శుక్రవారం నాడు ప్రభుత్వం జీవో తీసుకొచ్చి ఆర్డర్ ద్వారా మార్కెట్ కమిటీ పాలకవర్గాని పూర్తి చేయడంతో పార్టీలోని కార్యకర్తలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. నూతన కమిటీ చైర్మన్గా కర్తాల్ మండలంమాజీ సర్పంచ్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ జి భాస్కర్ రెడ్డి తోపాటు తలకొండపల్లి మండలంలోని నలుగురికి పాలకవర్గంలో చోటు కల్పించారు. మండలంలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన శ్యాంసుందర్ రెడ్డి, వెల్జాల్ గ్రామానికి చెందిన సి వెంకటరెడ్డి, తలకొండపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి అంజయ్య గుప్తా, మహమ్మద్ అజీమ్ లను కమిటీ సభ్యులుగా నియమించారు. ఎన్ని రోజులుగా ఎదురుచూస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే చొరవ తీసుకొని పూర్తి చేయడంతో పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు


సంక్షేమ పథకాలను పాటల ద్వార వినిపిస్తున్న తెలంగాణ సాంస్కృతిక కళాకారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 22, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024 కార్యక్రమాలను తెలంగాణ సాంస్కృతిక కళాకారులు కళాయాత్ర నిర్వహించి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని బాచుపల్లి, నిజాంపేట్, ప్రగతినగర్, పలు ప్రాంతాల్లో, శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో తూంకుంట, మందా యిపల్లి, దేవరయాంజాల్ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో కళాకారులు ప్రచారం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి, కళాకారులు 2బృందాలు ప్రజాపాలన కళాయాత్ర నిర్వహిం చారు.మున్సిపల్ సిబ్బంది పవన్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

**తలకొండపల్లి, నవంబరు 22, ప్రభాతవార్త** మాజీ మంత్రి కేటీఆర్ కు తన చిన్న కుమారుదు డాక్టర్ అనిల్ వివాహానికి ఆహ్వాన పత్రికను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని బిఎంఆర్ కన్వెన్షన్‌లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్ డాక్టర్ భావన వివాహ మహోత్సవానికి రావలసిందిగా మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని నందినినగర్, హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూ ర్వకం గా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.



### హాట్ టేక్స్ కోసం గ్రేట్ తేదీలను ప్రకటించిన బంబుల్

భారతదేశంలో మహిళలకోసం రూపొందించిన మొట్టమొదటి డేటింగ్ యాప్ బంబుల్. సింగిల్స్ డీఎం నుంచి ఐఆర్ఎల్‌కి కనెక్షన్ ఆయ్యేందుకు సహాయ పడటానికి ఇవాళ తన తాజా అంచనాలను విడుదల చేసింది. భారతదేశంలో 2000కంటే ఎక్కువ జెన్‌జెడ్ మిలీనియల్ సభ్యులను కలిగి ఉందిబంబుల్.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ధరణి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, పాఠశాల తనిఖీలు తదితర అంశాలపై తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పథకాలను అమలు పరచాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించే క్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలలో ఖచ్చితంగా సన్న బియ్యాన్ని అందించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారానికి 3 సమయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భవనాల్లోని మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. సర్వే నిర్వహించిన అనంతరం ఫారాలను తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయాలకు అందించేందుకు ఎన్యూమరేటర్లకు సూచించాలని తెలిపారు. వైద్య అధికారులు, సిబ్బంది పాఠశాలలను, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ధరణి పెండింగ్ సమస్యలు పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను సందర్శించి టార్పిలీన్, గోనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్డిఓ శ్రీనివాస్, డిఇఓ రేణుకాదేవి, సిపిఓ అశోక్, వికారాబాద్ ఆర్డిఓ వాసుచంద్ర లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట నవంబర్ 22 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామానికి చెందిన నాగిళ్ల నరసింహ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని తన కుమారుడి స్వగృహంలో గురువారం సాయంత్రం మృతి చెందా డు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారా యణ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా భాస్కర్ గౌడ్

**కేశంపేట నవంబర్ 22 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని నిర్ధావెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కేశంపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేదురువల్లి భాస్కర్ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన సందర్భంగా మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేశంపేట మండల పరిధిలోని నిర్ధా వెల్లి గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ కు ఈ అవకాశం దక్కేందుకు కృషి చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ఎల్‌ఓసి పత్రం అందజేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్ నవంబరు 22, ప్రభాతవార్త: నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 2లక్షల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ మేరకు నర్సాపూర్ మండలం మూసాపేట గ్రామానికి చెందిన దుర్గప్పగారి మల్లమ్మ అనారోగ్యం తో హైదరాబాద్‌లోని పంజాగుట్ట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఇందుకుగాను అపరేషన్ నిమిత్తం 2 లక్షల రూపాయల అవసరం కాగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షలు మంజూరుకు అనుమతి రాగా ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, ఆగమయ్య, మూసాపేట మాజీ సర్పంచ్ రవికుమార్ మాజీ సర్పంచ్ కిష్టాగౌడ్, యువనాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి పడిపూజలో ప్రముఖులు


చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామానికి చెందిన పెద్దోళ్ల దయాకర్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి,సినియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, శివప్రసాద్, ప్రభాకర్, వెంకటేష్, ఆగిరెడ్డి,శేలజ,మాదవరెడ్డి తదితరులు
(చేవెళ్ల - ప్రభాతవార్త)

### 24 ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలు

**శంకర్‌పల్లి, నవంబరు 22, ప్రభాతవార్త** శంకర్‌పల్లి పట్టణంలోని సంగారెడ్డి రోడ్లో గల డీఎంఆర్ గార్డెన్స్‌లో ఈనెల 24వ తేదీన ఉదయం 9 30 గంటలకు సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణ వ్రతంలో పాల్గొనే భక్తులు2, చెంబులు,4, గ్లాసులు.2, ప్లేట్లు. పూలకు ప్లేట్లు, మంగళ హారతి, చెమేలు, గంట, ఒక తెల్ల రవిక, ఒక సెల్ల, అవసరం ఉన్నవారు పీటలు, మిగిలిన పూజా సామాగ్రి సత్యనారాయణ వ్రతాలు చేసుకునేవారు సమకూర్చుకోవాలని కోరారు. సత్యనారాయణ పీటలపై కూర్చుని భక్తులు పురుషులు లుంగీ,పంచె, స్త్రీలు చీరలు ధరించాలని ప్రకటనలో కోరారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**శంకర్‌పల్లి, నవంబరు 22, ప్రభాతవార్త** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ఆదర్శ పాఠశాల పక్కన గల ఓ సంపులో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని చేతులు, తలలేని మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహం గుర్తు పట్టనట్టుగా, నీటిలో బాగా తడిచి ఉంది. జీన్స్ ప్యాంటు బెల్ట్ ధరించి, బూట్లు వేసుకుని ఉన్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సీఐ పేర్కొన్నారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.

## ఆమనగల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ గీత వైస్ చైర్మన్‌గా భాస్కర్ రెడ్డి

**ఆమనగల్లు ,నవంబర్ 22, ప్రభాతవార్త :** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకవర్గానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. శుక్ర వారం మార్కెటింగ్ శాఖ ఆమోదించిన జాబితా ను అధికారికంగా విడుదల చేసింది. కమిటీ చైర్మన్ గా ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీమణి యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గా గూడూరు భాస్కర్ రెడ్డి నియమితు లయ్యారు. వీరితోపాటు జల్లా రమేష్ (మాడుగుల), జంగయ్య (మాడుగుల) యాదయ్య (మాడుగుల) సంపత్ కుమార్ (మాడుగుల) శ్యామ్ సుందర్ రెడ్డి (తలకొండపల్లి) అంజయ్య (తలకొండపల్లి )ఎండి అజీమ్ (తలకొండపల్లి) వెంకట్ రెడ్డి (తలకొండపల్లి,) వసుపుల శ్రీశైలం (ఆమనగల్లు) తాళ్ల రవీందర్ (ఆమనగల్లు) నరేష్ నాయక్ (కడ్తాల) చోటు కల్పించారు. అలాగే ట్రేడర్స్ నుంచి కండె పాండురంగయ్య ఆమనగల్లు, పిఏసిఎస్ చైర్మన్ తలకొండపల్లి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆమనగల్లు, మున్సిపాలిటీ చైర్మన్‌ల తో కూడిన పాలకవర్గానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా ఆమనగల్లు (2)కడ్తాల (3) తలకొండపల్లి (4)మాడుగుల (4) చొప్పున కమిటీలో స్థానం కల్పించారు.

## శ్రీవిశ్వపాలిని మందిరంలో వార్షికోత్సవాలు

**నిజాంపేట్, నవంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బల్కం చేల్కం తండా పరిధిలోని శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి శ్రీసేవాలాల్ మహారాజ్ మందిరంలో శుక్రవారం 12వ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంభమేళాలో బ్రహ్మశ్రీ చంద్రమౌళీశ్వర శర్మ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ కుంభమేళాలో పాల్గొనడం వారి పూర్వజన్మ సుకృతమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. ఆలయ ధర్మకర్త మండలి బూడ్ లలితా కిషన్ మాట్లాడుతూ 1008 కుండలలో మామిడాకులు, ఆవు పేడపై కంకణం కట్టి కుంకుమ పసుపు వేసి అమ్మవారి విగ్రహానికి భక్తులు స్నానం చేయించారు. అమ్మవారి అభిషేకం పూర్తయ్యాక పట్టు వస్త్రాలు, రంగు రంగు పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

### నేడు పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం...

మందిర 12 వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 23న ఆలయ ఆవరణలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన, బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని ధర్మకర్త మండలి బూడ్ లలితా కిషన్ పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్వతీపరమేశ్వరుల కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## ప్రజాసంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజ

**అల్లాదుర్గం, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమపథకాలను అందించడంలో రాష్ట్రప్రభుత్వం ముందంజలో ఉందని ఇంచార్జి ఎంపిడిఓ శంకర్ అన్నారు. శుక్రవారం రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండల పరిధిలోని అప్పాజీపల్లి, ముప్పారం గ్రామాల్లో సారధి కళాకారుల బృంధం ఎల్లా సిద్దులు, శేఖర్, అన రామారావు, బిట్ల ఎల్లయ్య, టేక్మాల్ విజయలక్ష్మి, కమ్మరి నరసయ్యలు ఆటపాటలతో ధూం ధాంగా ప్రదర్శనలు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలు కళాయాత్రపై గ్రామాల్లో 6 గ్యారంటీలపై, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కళా ప్రదర్శనలు చేశారని ఇంచార్జి ఎంపిడిఓ శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద మధ్యతరగతి ప్రజలకు పలు రకాల పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సీడిపై గ్యాస్ సిలెండర్, రైతుల రెండులక్షల పంట రుణాల మాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా చేస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ప్రభాకర్, కిరణ్ కుమార్, గణేష్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వైదిక సంప్రదాయాలు, సనాతన సంస్కృతిలో లీనమవండి

పూజశ్రీ అనేది సనాతన సమాజానికి పవిత్రమైన స్వచ్ఛమైన పూజా సామాగ్రిని గ్రంథాల మార్గదర్శకాలకు అనుగుణంగా అందించడానికి రూపుదిద్దుకున్న సంస్థ. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నవంబర్ 23 వరకు జరిగే 9వ అంతర్జాతీయ ఆగర్బత్తి పెర్ఫ్యూమ్ ఎక్స్‌పోలో ఈ సంస్థ పాల్గొంటోంది.


రైతులకు యాప్ ద్వారా మొబైల్ ద్వారా అవగాహనకు శిక్షణ ఇచ్చిన వ్యవసాయ అధికారులు,సంబంధిత అధికారులు

## ఎన్‌పిఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 22, ప్రభాతవార్త**
సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ ఫెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్ ద్వారా మేడ్చల్ జిల్లాలోని ప్రగతిశీల రైతులకు ఎన్‌పిఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో నేషనల్ ఫెస్ట్ సర్వేలైన్స్ సిస్టమ్ (ఎన్‌పిఎస్ఎస్) మొబైల్ అప్లికేషన్ ఉపయోగాలు, తెగుళ్ల నివారణలో దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ యాప్‌ను ఉపయోగించటం ద్వారా రైతులు ఎలాంటి ఆలస్యం లేకుండ తెగులును సులభంగ గుర్తించవచ్చని తక్షణ నియంత్రణ చర్యలను అనుసరించవచ్చని అన్నారు. ఇదీ పురుగుల మందుల ఖర్చులు తగ్గిస్తుందన్నారు. తెగులును సకాలంలో నిర్ధారిస్తుందన్నారు. ఇది తెగులును సమర్ధవంతంగ పర్యవేక్షించటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ద్వారా తక్షణమే సలహాలు పొందగలుగుతారని, ఈ మొబైల్ అప్లికేషన్ యొక్క లైవ్ డెమోన్‌స్ట్రేషన్ కోసం క్షేత్ర సందర్శన నిర్వహించబడిందన్నారు. దీనిలో ప్లాంట్ ప్రొటక్షన్ ఆఫీసర్‌లు ఆర్.సునీత, వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ పి.ఒలు ఎస్.హొన్నప్పగౌడ, బి.బి.బసవన్నెప్ప, సిఐపిఎంసి హైదరాబాద్ నుంచి వారు విచ్చేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ, మేడ్చల్ ఎడిఎ వెంకట్‌రాంరెడ్డి, ఎడిఎ శిరీష, మండలాల ఎఒలు, సిబ్బంది, ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగుంటేనే బాగా చదవగలరు
### ఎంఈఓ సయ్యద్ అక్బర్




**శంకర్‌పల్లి, నవంబరు 22, ప్రభాతవార్త**
ఆరోగ్యం బాగా ఉంటేనే విద్యార్థులు బాగా చదవగలరని ఎంఈఓ సయ్యద్ అక్బర్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడ మండల పరిషత్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో హబ్సిగూడ చారిటబుల్ ట్రస్ట్ అందజేసిన ప్యూరి ఫై వాటర్ ప్లాంట్ ను కమ్యూనిటీ ప్యూర్ వాటర్ డెవలప్ మెంట్ సీఈవో అపరాజిత తో కలిసి ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యూరిఫై నీటిని తాగడం ద్వారా ఆరోగ్య సమస్యలు రావని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఏపీసీ సభ్యురాలు నర్సమ్మ, మాజీ ఎంపీటీసీ నాగేందర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీలత రాములు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం జాన్, జడ్పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంబరాలకు ప్రజలు నవ్వుకుంటున్నారు

**గుమ్మడిదల, నవంబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని సీజీఆర్ ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్నా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు.


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR (FAC) AT: RED HILLS, HYDERABAD
DIS/ARB/CF.No. 461 of 2024

Between: -
M/s.Neeladri Chit Fund Private Limited., #1-2-597/2, Baraf Bagh Colony, Domalguda, Hyderabad - 500 029; Represented by its Legal Asst Manager P.Sadashiva Reddy ...Disputant

AND

01. Sri.Mohd Shafeeq Ahmed, S/o. Sri.Mohammed Abudl Kareem Fareed, aged about 50 years, Occ:Business, Wholesale and Retail Trade (Fruit Business), Desig:Proprietor, R/0.H.No. 17-1-375/A/44, Khalander Nagar, Santosh Nagar, Hyderabad - 500 059. And also H.No.18-2-43/3/A/42/A, Ghazhi Millath Colony, Chandrayangutta, Hyderabad -500 005.
02. Smt.Shaheen Begum, W/o.Sri.Mohd Shafeeq Ahmed, aged about 41 years, Occ:Business, Wholesale and Retail Trade (Fruit Traders), Designation: Proprietor, R/o H.No.17-1-375/A/44, Khalander Nagar, Santosh Nagar, Hyderabad - 500 059.
03. Sri.Mohan Eerlapally, S/o Sri. E.Ramulu, aged about 51 years, Occ:Govt Emp, O/o.Southern Power Distribution Company of Telangana Ltd., EMP ID:01070937, Desig:Line Inspector, Place of Work:DEE/ OP/Vikarabad, Perso nal Area:Vikarabad Division, Section: AE/OP/Marpally, Emp Group:Regular, Divisional Engineer, Vikarabad Division & Circle, Operation/ TSSPDCL, Vikara bad-501102, R/o.H.No.4-1-589, APHB Colony, Alampally, Vikarabad -501 101.
04. Sri.SrinivasChintalagari, S/o.Sri. CH.Laxmaiah, aged about 45 years, Occ:Govt Emp, O/o.Southern Power Distribution Company of Telangana Ltd. EMP ID No.01076027, Desig:Lineman, Place of Work:AE/OP/Chevella, Personal area: Ibrahim Bagh Division, Section: AE/OP/ Shankerpally, EMP Group: Regular, Operation:Ibrahim Bagh Division, Cyber City Circle, Manchire vula, Narsing, Hyderabad-500075, R/o.H.No.4-44,Marikal, Nawabpet Mandal, R R District -509 340.
05. Sri.Mohd Shanawaz, S/o.Sri.Mohd Azam, aged about 45 years, Occ:Govt Emp, O/o.State Election Commission, Desig:Driver, ID No.1802084, office at:1st floor, DTCP Building, Opp:PTI Building, AC.Guards, Hyderabad - 500 004. R/o.H.No.9-1-1/10, Hasham Nagar, Opp:Langer House Police Station, Golconda, Hyderabad - 500 008 ...Opponents

Please take notice that the above dispute is filed against you for Recovery ofRs.14,00,265/- and the same is posted on 30-11-2024for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, District Registrar Office,H.No.11-5-338, Near Niloufer Hospital, Red Hills, Hyderabad at 11.00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator(FAC) on that day the matter will be heard and decided ex-parte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR (FAC))
B. JANAKIRAMULU @ JK
Advocate
Counsel for Disputant



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 286 of 2024

ICICI Bank Limited ...Applicant
AND
M/s. Sreenidhi Enterprieses and Others ...Defendant(s)

Summons By Way Of Paper Publication

To,
1. Mrs. Pippari Lakshitha D/o. Narayana Madipally, Age : 38 Years, Occ : Business, H. No. 2-17-14/1, Near Saibaba Temple, Dharmapuri Colony, Uppal Village and Mandal, Rangareddy District- 500039, Telangna State. ...Defendant No.2
2. Mr. Pippari Ashok Kumar, S/o. Mr. Pippari, Age : Major, Occ : Business, H. No. 2-17-14/1, Near Saibaba Temple, Dharmapuri Colony, Uppal Village and Mandal, Rangareddy District- 500039, Telangana State. ...Defendant No.3

Please take the summons in the above OA/286/2024 filed by the Applicant for Recovery of money of Rs. 1,23,99,510.56 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA", Telugu Daily, Rangareddy District Edition newspaper and posted the matter to 17.12.2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under ;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 17.12.2024 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 14th day of Nov., 2024

(By order of the Court)
Asst. Registrar
Debts Recovery Tribunal-II,
Hyderabad



వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, Gundammagari Bhrath Reddi R/o. 1-6, Sangiguda (V), Near Hanuman Temple, Shamshabad (M), R.R. Dist, T.G-501218. Changed My Name as "Gundammagari Baraoth Reddi" S/o Srikanth Reddy Gundammagari.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఇష్టారాజ్యంగా బెల్టు షాపుల నిర్వహణ



**నవాబుపేట,నవంబరు 20 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో సమయ పాలన లేకుండామద్యం లభించడంతో గ్రామాల్లో మద్యంకొందరు మత్తులో తులతూగుతున్నారు. మద్యంఅందుబాటులో ఉండటంతో మోతాదుకు మించి మద్యం సేవిస్తున్న తీరుపై సర్వాత్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గంగ్యాడ, అక్నాపూర్, మీనపల్లి కలాన్, చిట్టిగిద్ద రైల్వేస్టేషన్, నాగిరెడ్డిపల్లి, తదితరగ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణ అధికంగా ఉందని ఆయా గ్రామాల వారు చెబుతున్నారు. శంకర్‌పల్లి మండలం సరిహద్దు గ్రామం గుబ్బడి ఫత్తేపూర్ చౌరస్తా వద్ద మద్యం విక్రయాలు వైన్ షాపును తలపిస్తోందని పరిశీలకులు అంటున్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్, నవంబరు 22, ప్రభాత వార్త :** టోల్ ప్లాజా వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలోమరణించిన తుప్పరి రాజు, సిద్దిగారి మహేష్‌ల, జ్ఞాపకంగా వారి స్నేహితులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కడ్తాల్ మాజీజెడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుమహేష్ మంచి మిత్రులుగా ఉంటూ రోడ్డుప్రమాదంలో ఇద్దరు ఒకేసారి మరణించడం చాలాబాధాకరం. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం అందించాలని వారు కోరారు. రాజుమహేష్ ఇద్దరు మంచి స్నేహితులని వారిస్నేహాన్ని గుర్తుగా ఈరోజు వారి స్నేహితులు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ స్నేహభావాన్ని చాటుకున్నారని తెలిపారు. స్నేహ విలువను మరొక్కసారి గుర్తుచేసుకున్న వారి స్నేహితులను ఆయన అభి నందించారు. మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, రైతుసమితి అధ్యక్షులు నర సింహ, నాయకులుజాంగిర్, కృష్ణ, అంజి, రాంచందర్ నాయక్, అశోక్, శ్రీను, రాజా, శ్రీకాంత్, శివ, రాజశేఖర్‌నాయకులు యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ పాండు

**ఆమనగల్లు,నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకుఅందజేస్తున్నఆహారంలోరాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించాలని ఆమనగల్ మండల విద్యాధికారి పాండు పాండు అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు అందించే ఆహారంలో మెనూ ప్రకారమే నాణ్యతతో ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. శుక్రవారం మండల వనరుల కేంద్రం లో అన్ని ప్రభుత్వపాఠశాలలప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పలు అంశాల గురించి వివరించారు. అన్నిపాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందించాలని, ఉపాధ్యాయులు అంకితభావంతో కూడిన సమయ పాలన పాటించాలన్నారు.3. డిసెంబర్ 4 వ తేదిన నేషనల్ అచీవ్మెంట్ తుదిప రీక్షను నిర్వహించేలా చర్యలు తీసుకోవా లన్నారు. అనుమతి లేనిదే ఉపాధ్యాయులు పాఠశాలలకు గైర్హాజరుకాకూడద నీ. విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి పాఠశాలలో అన్ని రకాల రిజిస్టర్ అందుబాటులో ఉంచాలని సూచించారు.. ప్రధానో పాధ్యాయులు రామలక్ష్మి, పద్మతోపాటుమండలంలోనిఅన్నిపాఠశాలలప్రధానోప్రధ్యాయులు,సిబ్బంది సాయికుమార్. షైక్ అహ్మద్, కిషన్ పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులు



ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఆమనగల్లు నవంబరు 22 ప్రభాతవార్త :** వ్యాపారంలో వచ్చిన నష్టాలు, ఒడిదుడుకులతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేస్తుండగా చాకచక్యంతో ఆమనగల్ పోలీసులు పట్టుకొని నిండు ప్రాణాన్ని కాపాడిన ఘటన శుక్రవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలలోకి వెళితే... హైదరాబాద్ నగరంలోని చంపపేట్ ప్రాంతానికి చెందిన నరసింహ గౌడ్ శుక్రవారం ఆమనగల్లు పరిసర ప్రాంతాలకు చేరుకుని ఫోన్ ద్వారా తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నట్లు కుటుంబ సభ్యులకు వీడియో కాల్ ద్వారా సమాచారం అందించారు.
దీంతో వారు వెంటనే 100 డయల్ చేసి సమస్యను పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సమా చారం అందుకున్న ఆమనగల్ పోలీసులు ఎస్సై బి వెంకటేష్, పోలీసులు మల్లేష్ం, రఘు నాయక్ రంగంలోకి దిగి ఫోన్ ట్రాక్ ద్వారా ఆత్మ హత్య కు ప్రయత్నిస్తున్న నరసింహ గౌడ్ కోసం తీవ్రంగా శ్రమించి ఆచూకీ అందుకున్నారు. అనంతరం ఆయనను మాటలలోకి దింపి అదుపులోకి అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించి అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారు. తదనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు. కాగాపోలీసులు చాకచక్యంతో వ్యవహరించిన తీరుపై సిఐ ప్రమోద్ కుమార్‌తో పాటు ప్రజలు సైతం ప్రశంసలు కురిపించారు.

### ఆర్‌డిఓని కలిసిన నల్ల వెంకట్‌రెడ్డి

**కీసర, నవంబరు22, ప్రభాతవార్తః** గతకొన్నిరోజులు క్రితం కీసర ఆర్‌డిఓగా బాధ్యతలు స్వీకరించిన సైదులుని జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛంఅందజేశారు. ఇందులబిజెపినాయకులుమల్లారెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన రైతులపై దాడులు ఆపాలి



కుల్కచర్ల సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**బిజెపి రాష్ట్రష కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహల్లాద రావు**

**కుల్కచర్ల, నవంబరు 22,ః** వికారాబాద్ జిల్లా లగచర్లలో అమాయక గిరిజనులపై దాడులు ఆపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, లగచర్ల ఘటనపై రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌పూర్తి నివేదిక అందజేయాలని, పోలీసుల హింసకు గురైన బాధితులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. గిరిజన రైతుల సాగు భూములను స్వాధీనం చేసుకుంటే వారు ఏం చేసి బతుకుతారు అని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీలను పడావు భూములలో ఏర్పాటు చేయవచ్చని, బతుకుదెరువు కోసం కొట్టుమిట్టాడుతున్న అమాయక రైతులను ఎందుకు మోసం చేయాలని అన్నారు. వెంటనే పోలీసు బాధితులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సౌకర్యం కల్పించాలని అమాయక రైతులను వేదించవద్దని అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ తమ స్వార్ధ రాజకీయ కొరకు అమాయక గిరిజన తండా వాసులను జైలులోవేయడంతో కుటుంబసభ్యులు దిక్కు తోచని కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తమపై రైతులు దాడీ చేయలేదని చెప్పిన కలెక్టర్ వాంగ్మూళాన్ని పరిగణలోకి తీసుకొని బాధిత రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో టెలికం అడ్వై జరీ మెంబర్ గణపర వెంకటయ్య గౌడ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడుకాదే మహిపాల్ ముదిరాజ్, మల్ల పార్టీ అధ్యక్షుడు జెమిని సూర్య కాంత్, సీనియర్ నాయకులు చంద్రలింగం సురేందర్‌గౌడ్, బోయిన భీమయ్య, గుడాల వెంకటేష్, మహేష్ నాయక్, చలివేంద్ర మహేష్, కొండ ఆంజ నేయులు, పెరు మల్ల వెంకటేష్, బాయికాడి వెంకటేష్ పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన సీతారాంపూర్

**షాబాద్,నవంబరు 22, ప్రభాతవార్త:**అయ్యప్ప స్వామి నామస్మరణతో సీతారాంపూర్ గ్రామం మార్మోగింది. షాబాద్ మండలంలోని సీతారాంపూర్‌లో కటికె సందీప్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ క్యార్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేసబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ..
..ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. దైవమార్గం తోనేమానసిక ప్రశాంత దొరుకుతుందన్నారు. సీతారాంపూర్ దేవాలయానికి సంబంధించిన భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకుని రైతులకు ప్లాట్లు అందించినట్లు తెలిపారు. చెరువు తీసుకుని రైతులకు కేటాయించిన ప్లాట్లను అందించేలా కృషి చేయాలన్నారు. దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం తరపున అందించిన నిధులను విడుదల చేయించి దేవాలయాన్ని అభివృద్ధికి ఎమ్మెల్యే కాలె యాద య్య చొరవ తీసుకోవాలని తెలిపారు. రైతులకు న్యాయం చేయాలని, అటు దేవాలయం ఇటు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని



సబితారెడ్డి, కాలెయాదయ్యలను సన్మానించిన నాయకులు

ఎమ్మెల్యే కాలె యాదయ్యను పట్నం అవినాష్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం తరపున అందాల్సిన పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో నాయకులు దేశమొళ్ల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, శివప్రసాద్, భక్తులు ఉన్నారు.

### రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి



పత్తి కొనుగోలు కేంద్రంను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు

**చేవెళ్ళ, నవంబరు 22, ప్రభాత వార్త :**పత్తికొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు సూచించారు. శుక్రవారం దామరిగిద్ద గ్రామ శివారులోని పత్తి కొనుగోలు కేంద్రంను జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యాగౌడ్, వైస్ చైర్మన్ రాములు, మార్కెట్ కమిటి సెక్రటరీ మహేందర్ పాల్గొన్నారు.

### ఫరూఖ్‌నగర్ అధ్యక్షులుగా కుమ్మరి మల్లేష్



నియామకపత్రాన్ని అందజేస్తున్న బర్క కృష్ణ తదితరులు

**షాద్‌నగర్, నవంబరు 22 (ప్రభాతవార్త)** : బీసీసేన ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడిగాకుమ్మరి మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల ప్రశాంత్‌ముదిరాజ్ తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసినబీసీసేన సమావేశం నందిగామ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ, నడికుదరఘునాథ్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు ఇంకా ఎన్ని రోజులు జెండాలు మోయాలని ప్రశ్నించారు. బీసీ రాజకీయ చైతన్యం తెస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యానికి కృషి చేయాలన్నారు. అసలు రిజర్వేషన్లు ఉండాల్సింది అగ్ర కులాలకని, వారి జనాభా ఎంతో వారి వాటా ప్రకారం ఇవ్వాలని, మిగిలినదంతా బీసీల వాటా అని అన్నారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల బీసీసేనమండల అధ్యక్షుడుగా మల్లేష్, ఉపాధ్య క్షుడుగా సాయికుమార్, కోశాధికారిగా చక్కటి లింగంలు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. కార్యక్రమంలో బీసీసేన నాయకులు శ్రీశైలం, శివరాజు, మహేష్, రాజేష్, కిట్టు, శ్రీను, బాలు, నర్సింహ్మ, మల్లేష్ పాల్గొన్నారు.

### విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

**చేవెళ్ళ,నవంబరు 22, ప్రభాతవార్త :** విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని, జీవితంలో మంచి విషయాలను అలవర్చుకోవాలని తంగడ్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ సూచించారు. తంగడ్‌పల్లి, కౌకుంట్ల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తంగడ్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను శ్రద్ధగా వినాలన్నారు. జీవితంలో స్థిరపడాలంటే ఉపాధ్యాయుల మాటలను పెదచెవిన పెట్టకుండా వినాలన్నారు. ఇప్పటి నుండే ఎం చదువాలనుకుంటున్నారో ముందే ప్రణాళిక లను తయారు చేసుకోవాలన్నారు. 8,9,10 తరగతి చదువుతున్న సుమారు 100 మందిఇకి కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యా కమంలో వెల్స్‌న్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ట్రైనర్ మహేష్‌కుమార్, బిసిఐ పవన్‌కుమార్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చకుముకి సైన్స్ టెస్ట్

**మొయినాబాద్, నవంబరు, 21: ప్రభాతవార్త :** చిల్కూర్ గురుకులు పాంశాలలో జనవిజ్ఞాన వేధికగా మండల స్థాయి చకుముకి సైన్స్‌టెస్ట్ ను నిర్వహించారు, విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ప్రతి ఏటా నిర్వహిస్తారు, ఈ సంవత్సరంలో కూడ చిల్కూర్ రెవెన్యూలోఉన్నగురుకుల బాలుర పాఠశాలలో జనవిజ్ఞానవేదికగా నిర్వహించారు ఈ టెస్ట్‌లో మండలంలోని ప్రభుత్వ, పాఠశాలల నుండి చిల్కూర్ గురుకులం, విద్యార్థులు, అజీజ్‌నగర్ జిల్లాపరిషత్ విద్యార్థులు, హియాత్‌నగర్ ఎన్‌టీఆర్ మాడల్ స్కూల్ నుండి జిల్లా పోటీలకు ఎంపీ కయినట్లు చిల్కూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శౌరిరాజ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనా త్మక శక్తిని వెలికితీయడానికి ఈ పోటీలు నిర్వహిస్తామని, ఇందులో సెలక్ట్ అయినటువంటి పాఠశాల విద్యార్థులు, నవంబర్ 28న జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని తెలి పారు, ఇక్కడ మంచి ప్రతీభను కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడ మంచి ప్రతీభను కనబరుచాలన్నారు, అనంతరం మండల స్థాయిలో సెలక్ట్ అయిన విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు, ఈకార్యాక్రమంలో జన విజ్ఞానవేధిక నాయకులు, డి.సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర పాఠశాలల నుండి వచ్చిన ఉపద్యాయులు తధితరులు పాల్గొన్నారు.

### శ్రీనిధి కళాశాల క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**శామీర్‌పేట, నవంబరు 22, ప్రభాతవార్త :** శామీర్‌పేట పెద్ద చెరువు ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం శ్రీనిధి కళాశాల వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతుందని శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ వారు పేర్కొన్నారు. శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట ప్రాంగణంలో, చెరువు ప్రాంగణంలోనూ క్లీన్ అండ్ గ్రీన్ (పరిశుభ్రత) కార్యక్రమం జరుగుతుందని ఘట్‌కేసర్‌లోని శ్రీనిధి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సుమారు 60మంది వరకు వపాల్గొనటం జరుగుతుందని, స్థానిక యువకులు, నాయకులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కమిటీ వారు పేర్కొన్నారు. శనివారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరిశుభ్రత క్లీనింగ్ కార్యక్రమం ఉంటుందని సేవా భావంతో వారు కార్యక్రమం నిర్వహిస్తున్నందున స్థానికులు కూడ సహకరించి పాల్గొనాలని ఆలయ కమిటీ వారు కోరారు.

### పాఠశాలలను పరిశీలించిన మండల అధికారి



శివారెడ్డి పల్లిలో పాఠశాలను పరిశీలిస్తున్న మహేశ్‌బాబు

**దోమ,నవంబరు 22 ప్రభాత వార్త:** ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం విద్యార్థులకు మంచి బోజనాన్ని అందించాలని దోమ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేశ్ బాబు అన్నారు. శుక్రవారం నాడు మండల పరిది లోని శివారెడ్డి పల్లి, బాస్పల్లి గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థు లకు మధ్యాహ్నం సమయములో అంది స్తు న్న బోజనంను నాణ్యతతో అందించాలని బోజననిర్వహకులకు తెలియ జేశారు. బియ్యంలో పురుగులు లేకుండా చూడాలని, రెండుసార్లు బియ్యాన్ని కడిగిన తరువాతనేఅన్నంను చేయించాని ఈ విషయంపై ప్రదానోపాధ్యాయులు ప్రత్యేకచొరవ తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడి సెంటర్ల వారికి సరఫరా చేస్తున్న బియ్యం ,పప్పు, పాలు, గుడ్లు ,బాలామృతం, ఇతర పదార్థాలను పరిశీలించారు. ఏజెన్సి వారు సరఫరా చేస్తున్న వస్తువులనుగడువు తేది చూసి మాత్రమే బాలబాలికలకు అంది ంచాలని ఈ విషయంపై అంగన్‌వాడి కార్యకర్తలుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి రవి, సమీరా, ప్రదానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజ్ మ్యాకల మల్లేష్

**మొయినాబాద్,నవంబరు 22, ప్రభాతవార్త :** మంచి మనుసున్న మారాజు మాక్యల మల్లేష్ అని గ్రామంలో పెద్దలు, పలువురు రాజకీయ నాయకులు ప్రశంసలు కురి పించారు, మొయినాబాద్ మండలం లోని సురంగల్ గ్రామానికి చెందిన మ్యాకల మల్లేష్ మండల భజరంగ దళ్ గోరక్ష అధ్య క్షులు, గురువారం మండలంలోని సురంగల్ గ్రామంలో ప్రభుత్వ బడిలో చదువ ుతున్న నిరుపేద లైనవిద్యార్థులకు తనవ ంతు సహాయంగా విద్యార్థులకు క్రీడా ట్రాక్, టీ షర్ట్లను, యూనిఫామ్ బట్టలను బహుకరించారు,
గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సిబ్బందికి బట్టలు చీరలను ప్రదానం చేశారు, ప్రభుత్వ బడిలోని పిల్లల్లో వెల్లివిరిసిన ఆనందం వర్ణించలేనంతగా సంతో షించారు. పాఠశాల ఉపాధ్యాయులను సనానించారు. వారికి క్రీడల కోసం ప్రత్యేకంగా బట్టలు కొనుక్కోనే స్తోమత ఉండదని గ్రహించి ఎంతో మనుసు చలించిందని, వెంటనే పాఠశాలఉపాధ్యాయుని



విద్యార్థులకు క్రీడా దుస్తులను ప్రదానం చేస్తున్న, మ్యాకల మల్లేష్,

కలిసి ఉన్నటువంటి విద్యార్థుల వద్దకు టైలర్‌ని పిలిపించి, ఎవరివారిగా కొలతలు తీసుకోని ప్రత్యేకంగా కుట్టించినట్లు తెలిపారు, ఎన్నోకోట్లు కర్చుచేసినా రాని ఆనందం, ఇచ్చినప్పుడు వారిలో స్వచ్ఛమైన సంత ోషాన్ని, వెల్లివిరిసినఆనందాన్ని, చూస్తేఎంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలకు మల్లేష్ గతంలో కూడ ఎన్నోవిధాలుగా పిల్లలను ప్రోత్స హించడానికిపలువిధాలుగా బహుమానాలు చేసారని, ప్రతి ఒక్కరు మల్లేష్‌ను స్ఫూర్తిగాతీసుకోని ప్రభుత్వ బడులో ఉన్న ఎదపిల్లలన ుప్రోత్స హించాలన్నారు. ఇందులోగుమాల సీతారాంరెడ్డి, బోర్ర జగన పాత్రికేయులు శ్రీనివాస్ బి.రాజు, నిర్దుల మహేందర్, ప్రశాంత్, విజయ్‌శేఖర్, మహేందర్, అంజనేయులు, జ్ఞానేశ్వర్, సిఎచ్‌విజయ్ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

**వికారాబాద్ జిల్లా వైద్యాధికారి వెంకటరమణ**

**పూడూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శుక్రవారంపూడూరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ రోగాలకు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యసిబ్బంధికి సూచించారు. అంతకుముందురికార్డు లను, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్, లాబొరేటరీ, మందులు, ప్రసవ, ఎఎన్స పరీక్ష గదులు, అంబులెన్స్ వ్యాక్సిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోద కటీకాలు, ప్రసవములు, కుటుంబనియంత్రణ ఆపరేషన్లు, వ్యాక్సి నేషన్ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారిణి డా.నిరోష, జిల్లా ఎన్‌సిడిసమన్వయకర్త రేణు కుమార్, డిపిఓ మహేష్, సూపర్ వైజర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

### గంజాయి విక్రేతకు రిమాండ్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు/22, ప్రభాత వార్త:** గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించిన సంఘటన పోచారం ఐటీకారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు సీఐ రాజు వర్మ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీలక్ష్మీ నర్సింహ కాలనీకి చెందిన పి. మహేశ్ (19), చెడు అలవాట్లకు బానిసైన యువకుడు ఏపీలోని అరకు నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు అక్రమంగా ఇక్కడికి తరలించి స్థానికంగా ఉన్నఇంజినీరింగ్ కళాశాలవిద్యార్థులకు అధిక ధరకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడు. అన్నోజిగూడలో గంజాయిని విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకోగా నిందితుడి వద్ద నుండి 600 గ్రాములగంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితుడి వద్ద నుండి గంజాయితో పాటు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సేవా సంస్థ సేవలు అభినందనీయం





నాగారం ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, నవంబరు22, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీలోని ప్రముఖ సేవా సంస్థ శ్రేయోభిలాషి సేవలు అభినందనీయమని మున్సిప ల్‌చైర్మన్ కౌకుట్లచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సేవాట్రస్టు వ్యవస్థాపకులు అధ్యక్షులు విష్ణు జగత్, మ మేడ్చల్ జిల్లా ట్రస్టు అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్‌రావు, కర్ర వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధాన అధ్యపకుల అధ్యక్షతన విద్యార్థులకు ఆట వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్‌మాట్లాడుతూవిద్యార్థుల చదువుకు, వారి బంగారు భవిష్యత్తు కొరకు ఉన్నత చదువులకు అన్ని విధాలుగా సహకరిస్తామని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని కోరుకుంటూ సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శి ఘణపురంశ్యాంసుందర్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో విలువల అభివృద్ధికి, జ్ఞానానికి చదువు ఎంత ముఖ్యమో ఆటల ద్వారా వారి యొక్క మానసిక ఉల్లాసానికి విద్యార్థుల నైపుణ్య విలువలు అభివృద్ధి చెందడానికి క్రీడలు కూడా అంతే ప్రముఖ పాత్ర వహిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి సేవాసంస్థలు చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినంది స్తున్నానన్నారు. భవిష్యత్తులో శ్రేయోభిలాషి సేవా సంస్థ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలోనాగారం బిజెపిమున్సిపల్ అధ్యక్షులు వేణు గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాసగౌడ్, బిజెపి ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**కీసర, నవంబరు22, ప్రభాతవార్తః**ప్రజలకుమౌలికసదుపాయాలు కల్పిస్తామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్‌వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో రూపా యలు 30లక్షలు ఎంఎల్‌సి నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకు స్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దశలవారిగా ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కాలనీలలో భూగర్భ మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత నిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని చెప్పారు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌మంగళపురి వెంకటేష్, డిఈఈ బాలమురళి, కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### సర్వేబాధ్యత ఉపాధ్యాయులకు కేటాయించ వద్దు

**కీసర, నవంబరు22, ప్రభాతవార్తః** సర్వేవివరాలను ఆన్‌లైన్ నమోదు బాధ్యత ఉపాధ్యాయులకు కేటాయించవద్దని టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి లచ్చుమళ్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కీసరలో మాట్లాడుతూ నవంబరు 6 నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక పూట బడిలో విద్యను బోదిస్తూ రెండవ పూట ఇంటింటికి తిరిగి సమగ్ర కుటుంబ ఆర్ధికసామాజిక విద్యసర్వేలోపాల్గొంటూవివరాలు సేకరిస్తున్నారన్నారు. ఈ నెల28 వరకు వివరాల నమోదుకార్యక్రమం ఐపోతుందన్నారు. వాటి ఆన్‌లైన్ నమోదుకు ఇతరులకు అప్పగించి ఉపాధ్యాయులను పాఠశాలకే పరిమితం చేసి విద్యా సంవత్సరాన్ని కాపాడాలన్నారు.

### కిడ్నీ బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ సాయం

**రూ.1.20 లక్షల చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్**

**షాద్‌నగర్, నవంబరు 22 (ప్రభాతవార్త) : నందిగామ మండలం** ఈదులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ చారి అనే యువకుడు గత కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. ముఖ్యమంత్రి సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకోవడంతో ఒకలక్షా 20 వేల రూపాయలు ప్రభుత్వం నుండి బాధితుడికి మంజూరయ్యాయి. ఈసందర్భంగా శుక్ర వారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎం సహాయనిధి చెక్కును బాధితుడుశ్రీనివాస్ చారికి అందజేశారు. ఇందులో ఈదులపల్లి మాజీ సర్పంచ్ రాజుగౌడ్, రాయికల్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్, లింగారెడ్డిగూడ అశోక్ పాల్గొన్నారు.

### కేటీఆర్ ట్వీట్‌లపై షాద్‌నగర్ కాంగ్రెస్ నేత విమర్శలు

**షాద్‌నగర్, నవంబరు 22 (ప్రభాతవార్త)** : కాకి రెట్ట వేస్తే కూడా అది కేసీఆర్ ఘనతగా చెప్పుకునే కేటీఆర్ పాత చింతకాయ పచ్చడి మాటలు మానుకోవాలని షాద్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల పుల్లారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. ఇప్పుడుతెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యమని, రేవంత్‌రెడ్డి పాలనలో జనరంజక పాలన కొనసాగుతుందని, ఆడబిడ్డలకు గృహలక్ష్మీ, కళ్యాణలక్ష్మీ, ఉచిత కరెంటు, పింఛన్ల పెంపు, 2లక్షల రుణమాఫీ, పంటలకు మద్దతు ధర వంటి పథకాలతో ప్రజలుమెచ్చే పాలనను అందిస్తుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ లాగా కాంగ్రెస్ కమీషన్ల పార్టీ కాదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పు చేసి ప్రజల నడ్డివిరిచిందన్నారు. ఆర్థిక స్థితిని మెరుగు పరిచి, ఇచ్చిన హామీలకు కార్యరూపం దాల్చుటకు కొంత సమయం పడుతుందని, అప్పుడే రాజకీయాలు మొదలుపెట్టి తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు.